క్లుప్తంగా

వచ్చే నెల 2న హరనాథ 158వ ఆవిర్భావోత్సవం

నల్లకుంట: నల్లకుంట టీఆర్టీ కాలనీలోని కుసుమ హరనాథ ఆశ్రమంలో జూలై 2న హరనాథ మహాప్రభు 158వ ఆవిర్భావోత్సవం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఆశ్రమ పాలకమండలి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

పుస్తకాల ఆవిష్కరణ



పుస్తకాలను ఆవిష్కరిస్తున్న కొలకలూరి ఇనాక్ తదితరులు

సుందరయ్యవిజ్ఞానకేంద్రం: హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బి.చంద్రకుమార్ రచించిన 'అమ్మా నాన్నా', 'ఎవరు నాకు తోడు' పుస్తకాలను ఆదివారం సాయంత్రం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో యస్.వీ.యూ పూర్వ ఉపకులపతి, పద్మశ్రీ కొలకలూరి ఇనాక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజాన్ని కదిలించేలా రాసిన పుస్తకాలు మరిన్ని రావాల్సిన అవసరం ఉందన్నారు. చంద్రకుమార్ రాసిన పుస్తకాలు ప్రజల హృదయాలను కదిలిస్తాయన్నారు. కళారత్న డాక్టర్ బిక్కి కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ పీ.యస్.నారాయణ, ఐఆర్ఎస్ అధికారులు నర్సింహప్ప, జీవన్‌లాల్ లవాడియా, జర్నలిస్టు బైస దేవదాసు, ప్రముఖ కవి డాక్టర్ కే.జీ.వేణు, ఆచార్య చెన్నప్ప, డాక్టర్ విద్యాధరరావు, కవయిత్రులు మంజుల సూర్య, కళ తాటికొండ తదితరులున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన కవి సమ్మేళనం ఆకట్టుకుంది.

అంబర్‌పేట్ దేవస్థాన సమితి చైర్మన్ నియామకం



అంబర్‌పేట: అంబర్‌పేట దేవస్థాన సేవా సమితికి నూతన చైర్మన్, వైస్ చైర్మన్‌లను ఎన్నికయ్యారు. ఆదివారం బుర్జుగల్లీలో గౌడసంఘంలో జరిగిన కార్యవర్గ సమావేశంలో కొత్తగా చైర్మన్, సలహాదారులను నియమించారు. దేవస్థాన సేవా సమితి ప్రధాన సలహాదారులుగా మాజీ ఎంపీ వి.హన్మంతరావు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, దేవస్థాన సేవా సమితి మాజీ చైర్మన్ దుర్గాప్రసాద్‌రెడ్డిలను నియమించడం జరిగింది. దేవస్థాన సేవా సమితి చైర్మన్‌గా మాజీ కార్పొరేటర్ జ్ఞానేశ్వర్‌గౌడ్, వైస్ చైర్మన్‌గా గడ్డం లక్ష్మణ్‌గౌడ్, ఫైనాన్స్ కమిటీ చైర్మన్‌గా పి.గిరిధర్‌గౌడ్‌లు నియమితులయ్యారు. దేవస్థాన సేవా సమితి అధ్యక్షుడు వై.శంకర్‌గౌడ్, ప్రతినిధులు రంగంపల్లి రాజు, మల్లికార్జున్‌గౌడ్, సీహెచ్. సుధాకర్, కిశోర్, గడ్డం శ్రీధర్‌గౌడ్, మోర పాండు ముదిరాజ్ తదితరులున్నారు.

ప్రత్యేక అభినందన



కాచిగూడ: ఈనెల 24 నుంచి 27 వరకు ఈజిప్ట్ రాజధాని కైరాలో జరగనున్న అంతర్జాతీయ అండర్ వాటర్ ఫిన్స్ స్విమ్మింగ్ చాంపియన్ షిప్ పోటీల్లో స్విమ్మర్ గంధం క్వీన్ విక్టోరియా భారత్ తరపున పాల్గొని రజత పతకాన్ని సాధించింది. నగరంలోని బర్కత్‌పుర ప్రాంతానికి చెందిన స్విమ్మర్ గంధం క్వీన్ విక్టోరియా ఆదివారం 400 మీటర్ల (మోనోఫిన్) చాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొని తొలి స్విమ్మర్‌గా రికార్డు సాధించారు. ఆమె తరపున పాల్గొని రజతం సాధించినందుకు మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌తో పాటు పలువురు ప్రముఖులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

రోడ్డు పనులు వెంటనే పూర్తి చేయాలి

నాగోలు: రోడ్డు పనులలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా లెవెల్స్ సరిచూసుకోవాలనీ, వర్షపు నీరు ఆగకుండా స్లోప్ చూసుకోవాలని కొత్తపేట కార్పొరేటర్ పవన్‌కుమార్ జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. కొత్తపేట డివిజన్ శివ శంకర్ కాలనీలో ఆదివారం కార్పొరేటర్ కాలనీ వాసులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న సీసీ రోడ్డు పనులను పరిశీలించారు. కాలనీ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా రోడ్డు పనులు పూర్తి చేయాలని పనులలో నాణ్యత పాటించాలని సంబంధిత కాంట్రాక్టర్‌లకు సూచించారు. కాలనీలో విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయని ఎలాంటి ప్రమాదాలు జరగక ముందే స్తంభాలను మార్చాలని విద్యుత్ అధికారులకు తెలియజేశారు. కార్యక్రమంలో కాలనీ వాసులు డి క్రిష్ణ, రమేష్ చారి, నాగేశ్వర్ రావు, నాయకులు కిరణ్ గౌడ్, శివ చారి, కొత్త తిరుమల తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ..

కనకాల కట్టమైసమ్మకు తొలిబోనం సమర్పించిన సంఘం మహిళలు
హాజరైన మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, ఎమ్మెల్యే ముఠాగోపాల్

'కుమ్మర సంఘం' బోనాల జాతర



పూజల్లో పాల్గొన్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యే ముఠాగోపాల్ తదితరులు



కట్టమైసమ్మ దేవాలయానికి బోనాలతో తరలివెళ్తున్న కుమ్మర మహిళలు

కవాడిగూడ: బోనాల పండగను పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం ఆధ్వర్యంలో ఆదివారం వైభవంగా బోనాల జాతరను నిర్వహించారు. లోయర్ ట్యాంక్‌బండ్‌లోని కనకాల కట్టమైసమ్మ దేవాలయంలో అమ్మవారికి కుమ్మర మహిళలు తొలిబోనం సమర్పించారు. జగదీష్ మందిర్ నుంచి వందలాదిగా జాతరగా తరలివెళ్లారు. బోనాల జాతర ఉత్సవాలకు మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, ఎమ్మెల్యే ముఠాగోపాల్, రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి, గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎమ్మెన్ శ్రీనివాస్‌రావు, తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం అధ్యక్షుడు జయంత్‌రావు, బోనాల కమిటీ చైర్మన్ నిమ్మలూరి శ్రీనివాస్, సంఘం ప్రధాన కార్యదర్శి దయానంద్, అసోసియేట్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, రాష్ట్ర కార్యదర్శి నాగనూరి నాగేష్, దోమలగూడ అధ్యక్షుడు కుజాల హనుమంతరావు, నేదునూరి శ్రీనివాస్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని మాట్లాడుతూ.. రాష్ట్రం ఏర్పడిన తరువాతే బోనాల పండుగను రాష్ట్ర పండగగా గుర్తించి విశ్వవ్యాప్తం చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. అతిథులకు కుమ్మర సంఘం నేతలు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా దోమలగూడ సీఐ దొంతిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. కుమ్మర సంఘం నేతలు రాంబాబు, వెంకటేష్, గణేష్, గోవర్ధన్, చంద్రయ్య, ప్రభాకర్, రవిందర్‌కుమార్, బీఆర్ఎస్ నేతలు కల్వగోపి, మధు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ బలోపేతానికి కృషి



బీఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

అంబర్‌పేట: నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఆయన వివరించారు. ఆదివారం క్యాంపు కార్యాలయంలో గోల్నాకకు చెందిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారిని ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజలకు మరింత చేరేలా పార్టీ కార్యకర్తలు చొరవ తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. బీఆర్ఎస్ నాయకులు ఆర్‌కే.బాబు, భూపతి లక్ష్మణ్ తదితరులున్నారు.

'మాలల సమస్యలపై పోరాటం చేయాలి'

రాష్ట్ర మాల సంఘాల జేఏసీ చైర్మన్ చెరుకు రాంచందర్ డిమాండ్

కవాడిగూడ: రాష్ట్రంలో మాలలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం, హక్కుల సాధన కోసం మాలలంతా ఒకేవేదికపైకి వచ్చి పోరాటం చేయాలని తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ చైర్మన్ చెరుకు రాంచందర్ పిలుపునిచ్చారు. మాలల సమస్యల పరిష్కారం, అభివృద్ధికోసం నిరంతరం తమ మాలమహానాడు అధ్యక్షుడు మేక వెంకన్న అతడి అనుచరులతో కలిసి ఆదివారం లోయర్ ట్యాంక్‌బండ్‌లోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ భవన్‌లో జరిగిన సమావేశంలో జేఏసీలో చేరారు. ఈ సందర్భంగా చెరుకు రాంచందర్, చీఫ్ కో- ఆర్డినేటర్ బత్తుల రామ్‌ప్రసాద్, వైఎస్ చైర్మన్ అనిల్, కో-కన్వీనర్లు రావుల విజయ్, ప్రభాకర్, మద్దెల ప్రభాకర్ సమక్షంలో మేక వెంకన్న చేరారు. మాలలంతా ఏకతతాటిపైకి వచ్చి పోరాటం చేస్తే తమ హక్కులు, అభివృద్ధి సాధ్యమవుతుందని వారు అభిప్రాయపడ్డారు. మాలల హక్కుల సాధనకు జేఏసీ నిర్వహించే ప్రతి పోరాటంలో తమ మాల మహానాడు భాగస్వామ్యం అవుతుందన్నారు. జేఏసీ నేతలు మణిదీప్, మల్లికార్జున్, కిషోర్, నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

మద్దిపట్ల బాల సాహిత్యం సంస్మరణీయం

చిక్కడపల్లి: 60 ఏళ్ల క్రితం జాంబాగ్‌లో ఏర్పడిన బాలానంద సంఘం వ్యవస్థాపకుడు మద్దపట్ల వెంకట్రావు 90వ జయంత్సుత్సవం త్యాగరాయగాన సభ ప్రధానవేదికపై ఆదివారం రాత్రి ఘనంగా జరిగింది. ముఖ్యఅతిథిగా హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం నాట్యశాఖ అధిపతి డాక్టర్ అనురాధ తడకమల్ల మాట్లాడుతూ.. వెంకట్రావు 60 ఏళ్ల క్రితం పిల్లల కోసం రాసిన కథలు, నాటకాలు నేటి తరానికి తెలియాలన్నారు. నటుడు అశోక్‌కుమార్ మాట్లాడుతూ.. బాల్యం తిరిగి రానివ్వదని నాడు నేర్చుకున్న మంచిఅలవాట్లు జీవితంలో ఉన్నతికి దోహదపడతాయన్నారు. బాలనంద సంఘం కార్యదర్శి జీడిగుంట వెంకట్రావు, సీపీఎల్ నరసింహారావు, శేషుకుమార్, సుబ్బారావు, కృష్ణమూర్తి, బాలాజీ, గీత, సుధాకర్, సంఘం అధ్యక్షుడు మద్దిపట్ల బాస్కర్ తదితరులున్నారు.



పేద ఆరెకటిక విద్యార్థులకు చేయూత



విద్యార్థులకు నోట్‌బుక్స్, స్కూల్ బ్యాగ్స్ పంపిణీ చేస్తున్న దృశ్యం

కాచిగూడ: నిరుపేద ఆరెకటిక విద్యార్థులకు విద్యాపరంగా చేయూతనందిస్తున్నట్లు తెలంగాణ ఆరెకటిక సంఘం అధ్యక్షుడు ఎస్.గోపాల్‌రావు అన్నారు. కాచిగూడలోని ఏకే భవన్‌లో ఆదివారం ఇసామియాబజార్ ఆరెకటిక సంఘం ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు ఉచితంగా నోటుబుక్స్, స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 350 మంది పేద విద్యార్థులకు బ్యాగులు, పుస్తకాలను అందజేశామన్నారు. ఎస్ఎస్‌సీలో 9 జీపీఏ సాధించిన విద్యార్థులకు రూ.2వేలు స్కాలర్‌షిప్‌ను అందజేశారు. ఆరెకటికలను ప్రభుత్వం గుర్తించి ప్రభుత్వం ప్రోత్సహించాలని కోరారు. ఆరెకటిక సంఘం కార్యదర్శి హెచ్. రమేష్‌కుమార్, రాజు, యశ్వంత్‌రావు, భగవాన్, రమేష్‌కుమార్, రఘునాథ్, రామ్మోహన్, సతీష్, బాలేష్, విజయభాస్కర్, నారాయణ తదితరులున్నారు.

మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం

సైదాబాద్: ఐఎస్‌సదన్ డివిజన్ పరిధిలోని కాలనీలు, బస్తీల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నామని కార్పొరేటర్ జంగం శ్వేతమధుకర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం కార్పొరేటర్ ఐఎస్‌సదన్‌లోని శ్రీబాలాజీనగర్ కాలనీలో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఐఎస్‌సదన్‌లోని ప్రధాన రహదారులతో పాటు కాలనీల్లోని అంతర్గత రహదారులను సైతం ఆధునీకరిస్తున్నామని తెలిపారు. ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పనులు పూర్తి చేసి ఐఎస్‌సదన్‌ను ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని కార్పొరేటర్ తెలిపారు.

సాంస్కృతిక వైభవంపై కవితా గానం



చిక్కడపల్లి: 33 మంది కవులు తెలంగాణ సాంస్కృతిక వైభవంపై స్వీయ కవితాగానంతో త్యాగరాయగానసభలోని కళాదీక్షితులు కళావేదిక ఆడిటోరియంలో శ్రోతలను సాహితీలోకంలో ముంచెత్తారు. నిర్వాహకుడు వంశీరామరాజు మాట్లాడుతూ.. ప్రపంచ వ్యాప్తంగా నెల నెల తెలుగు వెన్నెల పేరిట నిరంతరం తెలుగు సాహిత్య కార్యక్రమాలు 175 నిర్వహించామన్నారు. ఈ కవితాగానంలో పరిమళసోమేశ్వర్, జ్వలిత, శ్యామల, అబ్దుల్ షాహీద్, పెద్దూరి వెంకటదాసు, దొరవేటి ఉమాదేవి తదితరులున్నారు.

ఉచిత శిబిరానికి విశేష స్పందన

మలక్‌పేట: నడి వయసు దాటిన తర్వాత వచ్చే మోకాళ్లు, కీళ్ల నొప్పులకు తగిన చికిత్స అందుబాటులోకి వచ్చిందని శ్రీకర హాస్పిటల్ ప్రముఖ కీళ్ల, తుంటి వైద్య నిపుణులు డాక్టర్ అభిషేక్ బర్లి అన్నారు. ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం మూసారంబాగ్ డివిజన్ శ్రీపురంకాలనీలో చేపట్టిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా ఆయన రోగులకు పరీక్షలు చేసి తగిన సలహాలు, సూచనలు చేశారు. ఆరోగ్యం పట్ల ప్రతీ ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఫౌండేషన్ అధ్యక్షుడు వేణుమాధవ్ మాట్లాడుతూ భవిష్యత్‌లో మరిన్ని ఉచిత శిబిరాలు నిర్వస్తామని, ప్రజలు ఉచిత శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మున్నూరుకాపు వివాహ పరిచయ వేదిక



మాట్లాడుతున్న రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రి గంగుల కమలాకర్

కాచిగూడ: రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మున్నూరుకాపుల అభివృద్ధి, సంక్షేమం కోసం మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేయనున్నట్లు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు మహాసభ ఆధ్వర్యంలో ఆదివారం కాచిగూడలోని మున్నూరుకాపు భవన్‌లో నిర్వహించిన వివాహ పరిచయ వేదిక కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా మున్నూరుకాపులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల మాట్లాడుతూ.. మున్నూరుకాపు కార్పొరేషన్ ప్రభుత్వ పరిశీలనలో ఉందని త్వరలోనే సీఎం దృష్టికి తీసుకెళ్లి కార్పొరేషన్ ఏర్పాటుకు తగిన చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, బాలకిషన్‌రావు, వెంకటేశ్వర్‌రావు, లక్ష్మణ్, హనుమంతరావు, రమేష్, వినోద్‌కుమార్, జితేందర్, శ్రీకాంత్, మాణిక్ ప్రభు, అనిల్‌కుమార్ తదితరులున్నారు.

'వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ 100 సీట్లు ఖాయం'



అశోక్‌నగర్‌లో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ముఠాగోపాల్

చిక్కడపల్లి: వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి 100 పైగా సీట్లు సాధించడం ఖాయమని ఎమ్మెల్యే ముఠాగోపాల్ ధీమా వ్యక్తం చేశారు. గాంధీనగర్ డివిజన్ అశోక్‌నగర్ చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకుడు దేవయ్య ఆధ్వర్యంలో ఆదివారం ఆ పార్టీ జెండాను ఎమ్మెల్యే ముఠాగోపాల్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ మూడోసారి సీఎం అవుతారని అభిప్రాయపడ్డారు. యువ నాయకుడు ముఠాజైసింహ, పార్టీ డివిజన్ అధ్యక్షుడు రాకేష్‌కుమార్, నాయకులు ముఠానరేష్, ఎర్రం శ్రీనివాస్‌గుప్తా, గుండు జగదీశ్ బాబు, శ్రీకాంత్, రవిశంకర్‌గుప్తా, సత్యనారాయణ, కుమారస్వామి, హన్మంతు, జహంగీర్, విఠల్, వంశీ, నవీన్, మిద్దెసురేష్, ఆనంద్, ఎంవీ జనార్ధన్, సుధాకర్, భాస్కర్‌రెడ్డి తదితరులున్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

సుందరయ్యవిజ్ఞానకేంద్రం: దేశంలో ఎక్కడలేని విధంగా రాష్ట్రంలో సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్నారని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. ఆదివారం బాగ్‌లింగంపల్లిలోని నైబర్‌హుడ్ కమ్యూనిటీహాల్‌లో సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం సహకరించకపోయిన రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందన్నారు. ముఠా జైసింహ, తెలంగాణ హౌజ్‌ఫెడ్ డైరెక్టర్ అయిలినేని కిషన్‌రావు, సీనియర్ నాయకులు వెంకటకృష్ణారావు(బబ్లూ), డివిజన్ అధ్యక్షుడు రావులపాటి మోజస్, ప్రధాన కార్యదర్శి మన్నె దామోదర్‌రెడ్డి, ఎర్రం శేఖర్, జనార్దన్ తదితరులున్నారు.

'యాదవుల ఆత్మగౌరవాన్ని కాపాడిన సీఎం కేసీఆర్'



మాట్లాడుతున్న ఆర్టీఐ మాజీ చీఫ్ కమిషనర్ వర్రె వెంకటేశ్వర్లు

సుందరయ్యవిజ్ఞానకేంద్రం: యాదవుల ఆత్మగౌరవాన్ని కాపాడింది సీఎం కేసీఆర్ అని సమాచార హక్కు చట్టం మాజీ చీఫ్ కమిషనర్ వర్రె వెంకటేశ్వర్లు అన్నారు. రాష్ట్రం ఏర్పడక ముందు యాదవుల పరిస్థితి దయనీయ స్థితిలో ఉండేదని ప్రస్తుతం యాదవులను ఆర్థికంగా, రాజకీయంగా అభివృద్ధిలోకి తీసుకొస్తున్నారన్నారు. ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో యాదవ విద్యావంతుల వేదిక ఆధ్వర్యంలో ‖ సీట్లు–వాటా–రాజ్యాధికారం అంతిమ బాట‖ అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వర్రె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. గత పాలకులు యాదవుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించారన్నారు. ప్రస్తుతం సీఎం కేసీఆర్ యాదవుల్లో 5 మంది ఎమ్మెల్యేలు, ఒకరు ఎంపీగా అవకాశం కల్పించటంతో పాటు వివిధ కార్పొరేషన్లకు చైర్మన్లను చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కృష్ణారావు, గురువయ్య, సినీనటి కరాటే కల్యాణి, డాక్టర్ మల్లయ్య, రవీంద్రనాథ్, ఉడుత రవీందర్, శ్రీహరి, మేకల రాములు, నోముల సైదులు, ఆవుల మంజులత తదితరులున్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

చైతన్యపురి: చైతన్యపురి మున్సిపల్ కాలనీలో ఇంటి పైకప్పు పెచ్చులూడి మీదపడి గాయాల పాలైన అంగోత్ రంగయ్య నాయక్ కుటుంబానికి స్థానిక బీఆర్ఎస్ అధ్యక్షుడు తోట మహేష్‌యాదవ్ ఆర్థిక సహాయం అందజేశారు. జరిగిన సంఘటనపై ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి దృష్టికి తీసుకుపోగా ఎమ్మెల్యే సూచనల మేరకు బాదిత కుటుంబానికి రూ. 5 వేలు తన వంతు సహాయంగా అందజేసినట్లు మహేష్‌యాదవ్ తెలిపారు. గృహలక్ష్మి పథకం కింద సహాయం చేయించనున్నట్లు ఎమ్మెల్యే హామీ ఇచ్చారని తెలిపారు. స్థానిక నాయకులు నాగలక్ష్మి, సంపత్‌కుమార్ పాల్గొన్నారు.

విశ్వగురువుగా నిలిపిన ప్రజాభిమానం



బీజేపీ కార్యకర్తలతో ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్

చిక్కడపల్లి: దేశ ప్రజలు చూపుతున్న అభిమానం ప్రపంచవ్యాప్తంగా ప్రధాని నరేంద్రమోదీ విశ్వగురువుగా నిలబెట్టిందని బీజేపీ ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్ అన్నారు. చిక్కడపల్లి స్ట్రీట్ నంబర్ 2 పోలింగ్ బూత్ నంబర్ 9లో ఆదివారం బీజేపీ ఆదివారం బీజేపీ మహాజన సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ బీజేపీ కార్యక్రమాన్ని స్థానిక గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ పావనీవినయ్‌కుమార్‌తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మణ్ కరపత్రాలను పంపిణీ చేశారు. బీజేపీ నాయకులు వినయ్‌కుమార్, రత్నసాయిచంద్, దామోదర్, శ్రీకాంత్, సత్తిరెడ్డి, నవీన్‌కుమార్, రాజేందర్, స్థానికులు లక్ష్మణ్‌గౌడ్, శేఖర్, శ్రీకాంత్, యాదగిరి, నాగవాణి, కల్యాణ్ తదితరులున్నారు.

–ఆత్మరక్షణ కోసం తమను తాము కాపాడుకునేందుకు తైక్వాండో శిక్షణ తీసుకోవడం ఎంతో అవసరమని గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనివినయ్‌కుమార్ అన్నారు. డివిజన్‌లోని కెనరాబ్యాంక్ గ్రౌండ్‌లో బి.కృష్ణ శిక్షణలో తైక్వాండో మార్షల్ ఆర్ట్స్ కోచింగ్ పొంది పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు 70 మంది పిల్లలకు హైదరాబాద్ డిస్ట్రిక్ట్ లెవల్ సర్టిఫికెట్లు, మెడల్స్, బహుమతులను కార్పొరేటర్ ముఖ్యఅతిథిగా పాల్గొని అందజేశారు.

కాచిగూడ: ఇందిరాగాంధీ విధించిన అత్యవసర పరిస్థితి ద్వారా దేశంలో స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు నశించాయని బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ అన్నారు. ఆదివారం బర్కత్‌పురలోని బీజేపీ నగర కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. ఎమర్జెన్సీ ఎంతో మంది జీవితాలను నాశనం చేసిందన్నారు. ఈ సందర్భంగా ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాడి జైలు పాలైన వారిని సన్మానించి మాట్లాడారు. బీజేపీ నేతలు గుజరాత్ ఎంపీ భారతీబేన్ షియాల్, బీజేపీ నేతలు చింతల రాంచంద్రారెడ్డి, డాక్టర్ ఎస్.గౌతంరావు, వెంకట్‌రెడ్డి, నాగూరావు నామాజీ, ఎ.సూర్యప్రకాష్‌సింగ్, శ్రీధర్, కార్పొరేటర్లు వై.అమృత, కన్నె ఉమా రమేష్‌యాదవ్, అనంతలక్ష్మి తదితరులున్నారు.

అంబర్‌పేట: పేదల అభ్యున్నతికి గత తొమ్మిదేళ్లలో కేంద్రప్రభుత్వం సాహసోపేత నిర్ణయాలు తీసుకుంది. బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు గౌతమ్‌రావు తెలిపారు. బీజేపీ చేపట్టిన మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం అంబర్‌పేట డివిజన్‌లో చేపట్టిన కార్యక్రమానికి గౌతమ్‌రావు ముఖ్య అతిథిగా హాజరై ఇంటింటికీ బీజేపీ కరపత్రాలను అందజేశారు. ప్రతి ఇంటికి మోదీ పాలనను వివరించేలా కార్యకర్తలు కృషి చేయాలని కార్యకర్తలకు సూచించారు. బీజేపీ నాయకులు నాగభూషణం చారి, వెంకటస్వామి, నాగేందర్, హరినాథ్, అక్రమ్‌హుస్సేన్, బాలకృష్ణగౌడ్, అరవింద్ తదితరులున్నారు.

బాగ్‌అంబర్‌పేటలో..

● పార్టీ గద్వాల జిల్లా ఇన్‌చార్జ్ బి.వెంకట్‌రెడ్డి హాజరై ఇంటింటికి కరపత్రాలను పంపిణీ చేశారు. బీజేపీ నాయకులు చుక్క జగన్, మిరియాల శ్రీనివాస్, ఎల్.శ్రీనివాస్, దండు భాస్కర్, రామిరెడ్డి, శ్రీకాంత్ తదితరులున్నారు.

నల్లకుంట: బీజేపీ యువమోర్చా నగర నాయకుడు ఎస్.రాంజగదీశ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఆదివారం నల్లకుంటలో ఇంటింటికీ బీజేపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి కేంద్ర ప్రభుత్వ విజయాలను ప్రజలకు వివరిస్తూ.. కరపపత్రాలను పంపిణీ చేశారు. బీజేపీ నల్లకుంట డివిజన్ అధ్యక్షుడు రమణా నాయుడు తదితరులున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ కె.లక్ష్మణ్



కరపత్రాలను పంపిణీ చేస్తున్న గౌతమ్‌రావు



బాగ్‌అంబర్‌పేటలో బీజేపీ నేత వెంకట్‌రెడ్డి